
MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 273 | పేజీలు : 8 | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | వెల : 6-00



పట్టణాల ముఖచిత్రం మారేలా
ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధి

26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీలకు మహర్దశ

రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
నేడు వర్చువల్ శంకుస్థాపన మహోత్సవం

2,166	502	211	391	300
కిలోమీటర్ల రహదారులు	పార్కులు	కిలోమీటర్ల రోడ్డు డివైడర్లు	కిలోమీటర్ల వీధి దీపాల వ్యవస్థ	కిలోమీటర్ల మురుగునీటి వ్యవస్థ

రూ.3,890 కోట్లతో GVMC & VMRDAలో అభివృద్ధి పనులు










జారీచేసిన వారు: సంబంధిత మంత్రులు, సమీక్షాధికారి, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశుభ్రమైన వాతావరణం - ఆహ్లాదకరమైన పరిసరాలు - ఆనందకరమైన జీవితం

జీవనోపాధికి చేయూత.. ఆర్థిక స్వావలంబనకు బాటలు

40 మంది వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ కార్మికులకు రూ.3.20 లక్షల విలువైన ఆస్తుల పంపిణీ

విజయవాడ, మహానగర్



స్వచ్ఛతకు సేవ చేస్తున్న చేతులకు ఆర్థిక భరోసా 40 మంది వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ కార్మికులకు రూ.3.20 లక్షల విలువైన జీవనోపాధి ఆస్తుల పంపిణీలి జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల ఆదాయ అవకాశాలను మెరుగుపరచడంతో పాటు, వారి ఆర్థిక భద్రతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక జీవనోపాధి సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా 40 మంది వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ కార్మికులకు సుమారు రూ.3.20 లక్షల విలువైన జీవనోపాధి ఆస్తులను డీబీఆర్‌సీ పంపిణీ చేసింది. వీటిలో నాలుగు చక్రాల పుష్ కార్టులు, అల్యూమినియం పాత్రలు, చీరల విక్రయానికి అవసరమైన సామగ్రి మసాలా దినుసుల విక్రయ కార్టులు వంటి జీవనోపాధి సాధనాలు ఉన్నాయి. ఈ ఆస్తులు లబ్ధిదారులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడంతో పాటు, స్థిరమైన జీవనోపాధిని అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, పట్టణాలు, గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడటంలో వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో వారు పోషిస్తున్న కీలక పాత్రను కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అట్టడుగు, అణగారిన వర్గాలకు చెందిన కార్మికుల జీవనోపాధి, ఆర్థిక సాధికారత కోసం డీబీఆర్‌సీ చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ, అందజేసిన జీవనోపాధి ఆస్తులు లబ్ధిదారులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. ప్రభుత్వం, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తే వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ కార్మికుల సంక్షేమం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు అందుకున్న జీవనోపాధి సాధనాలను సమర్థవంతంగా వినియోగించుకుని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారి అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మరింత బలోపేతం చేసుకోవాలని వారికి సూచించారు. డీబీఆర్‌సీ డిప్యూటీ డైరెక్టర్--ప్రోగ్రామ్స్ శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, వ్యర్థాల సేకరణ, హెయిర్ పికింగ్ కార్మికులు, ఇతర అనధికారిక రంగ కార్మికుల సంక్షేమం, జీవనోపాధి అభివృద్ధి, సామాజిక భద్రత కోసం డీబీఆర్‌సీ అనేక సంవత్సరాలుగా పనిచేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు అందుకున్న ఆస్తులను సమర్థవంతంగా వినియోగించుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. జీవనోపాధి అభివృద్ధి, సామాజిక రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చేరువ చేయడంలో డీబీఆర్‌సీ తన సహకారాన్ని కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ జె.రమాదేవి, సిటీ కోఆర్డినేటర్ రమేష్, ప్రవల్లిక, అనిత, డీబీఆర్‌సీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

గురజాడ.. సామాజిక మార్పునకు స్ఫూర్తిజాడ

తెలుగు సాహిత్యానికి ఆధునిక దిశను చూపిన మహనీయుడు : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, మహానగర్



ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి గురజాడ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు

తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసి ప్రజలకు ఆధునిక దిశను చూపడంతో పాటు, తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని రగిలించిన మహనీయుడు గురజాడ అప్పారావు అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురజాడ రచనలు సమాజంలోని అసమానతలు, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలపై ఆలోచింపజేసి మార్పు వైపు నడిపించాయని పేర్కొన్నారు. నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురజాడ రచనలు సామాజిక అసమానతలు, మూఢనమ్మకాలపై ఆలోచన రేకెత్తిస్తూ ప్రజల్లో మార్పు కోసం స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అనే గురజాడ సందేశం దేశం, సమాజం పట్ల ప్రతిఒక్కరికీ ఉన్న బాధ్యతను గుర్తుచేస్తోందన్నారు. గురజాడ సాహిత్య స్ఫూర్తితో యువత మానవతా విలువలు, సామాజిక బాధ్యత, సమాజ అభ్యున్నతి పట్ల నిబద్ధతను పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేదు

అర్జీల పరిష్కారంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలపాలి

గడువులోగా పరిష్కారంతో పాటు నాణ్యతకూ పెద్దపీట వేయాలి : జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విజయవాడ, మహానగర్



ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, ప్రతి అర్జీకి నాణ్యమైన, న్యాయబద్ధమైన, శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజా సంతృప్తిని ప్రధాన ప్రమాణంగా తీసుకుని, గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం తదితర అధికారులతో కలిసి సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి అందిన అర్జీని కేవలం రికార్డుల్లో పరిష్కరించినట్లు చూపించడం కాకుండా, అర్జీదారుని సమస్య వాస్తవంగా పరిష్కరించబడిందా? అర్జీదారు ఆ పరిష్కారంతో సంతృప్తి చెందారా? అనే అంశాలే అర్జీ పరిష్కారానికి అసలు గీటురాయిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీ పరిష్కార ప్రక్రియలో అధికారులు కేవలం కార్యాలయాల్లో ఫైళ్లను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవడం కాకుండా, అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లు తదితర అధికారులు అర్జీలపై సమగ్రంగా విచారణ చేపట్టి, అవసరమైతే సంబంధిత ప్రాంతాలను స్వయంగా సందర్శించాలని కలెక్టర్ సూచించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యను పూర్తిగా తెలుసుకోవడంతో పాటు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులు, నిబంధనలు, చట్టపరమైన అంశాలను పరిశీలించిన అనంతరం న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి అర్జీకి నిర్దేశించిన గడువును అధికారులు తప్పనిసరిగా పాటించాలని, గడువులోగా పరిష్కారం సాధ్యంకాని సందర్భాల్లో అందుకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అర్జీ పరిష్కార ప్రక్రియలో వేగంతో పాటు పరిష్కార నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీల పరిష్కారం అనంతరం అర్జీదారుల నుంచి అందే ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌ను కూడా అధికారులు ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సంతృప్తి స్థాయి, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, పరిష్కార నాణ్యత వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని అర్జీల పరిష్కారాన్ని నిరంతరం సమీక్షించాలని అన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే అర్జీలు సమర్పించాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పునరావృతమవుతున్న సమస్యలను గుర్తించి వాటికి మూలకారణాలను పరిశీలించి, భవిష్యత్తులో అదే సమస్య తిరిగి ఉత్పన్నం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సమర్థవంతంగా పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వంపై నమ్మకంతో పీజీఆర్ఎస్ వేదికను ఆశ్రయిస్తున్నందున, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

మహిళల్లో పెట్టుబడులపై అవగాహనకు 'నారీ నివేశ్ యాత్ర'

గుంటూరు

మహిళల్లో పెట్టుబడులు, ఆర్థిక ప్రణాళికపై అవగాహన పెంపొందించేందుకు హెచ్‌డీఎఫ్‌సీ మ్యుచువల్ ఫండ్ నిర్వహిస్తున్న 'నారీ నివేశ్ యాత్ర' కార్యక్రమం గుంటూరులో కొనసాగింది. వన్‌టౌన్ మార్కెట్, బెంజ్ సర్కిల్, పీవీపీ మాల్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్థిక ప్రణాళిక, క్రమశిక్షణతో పెట్టుబడులు పెట్టడం, దీర్ఘకాలంలో సంపద సృష్టించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా మహిళలకు పెట్టుబడులు, వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో జూన్ 26న చెన్నైలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరు నెలల పాటు వివిధ నగరాలు, పట్టణాల్లో వీధి నాటకాలు, ఇన్వెస్టర్ అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఇందుకోసం రెండు వాహనాలు దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నాయి. స్వయం సహాయక బృందాల కోసం ప్రత్యేకంగా 60 అవగాహన సెషన్లను నిర్వహిస్తున్నారు. మహిళలు సాధారణంగా క్రమశిక్షణతో పొదుపు చేస్తున్నప్పటికీ, వ్యక్తిగత ఆర్థిక అంశాలపై చర్చలు తక్కువగా ఉండటంతో పద్ధతైన పెట్టుబడులకు దూరంగా ఉంటున్నారని హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎండీ, సీఈవో నవ్‌నీత్ మునోట్ తెలిపారు. 'బర్ని సే ఆజాదీ' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 'నారీ నివేశ్ యాత్ర' ద్వారా సంప్రదాయ పొదుపులకు మించి ఇతర పెట్టుబడి సాధనాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

99.31% క్లెయిమ్ సెటిల్మెంట్‌తో అగ్రస్థానంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్

విజయవాడ

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 99.31 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని నమోదు చేసింది. బహిరంగంగా అందుబాటులో ఉన్న ఫారం ఎల్-39, ఎల్-40 వివరాల ప్రకారం దేశంలోని టాప్ జీవిత బీమా సంస్థల్లో ఇదే అత్యధిక క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిగా కంపెనీ పేర్కొంది. ఈ త్రైమాసికంలో రూ.414.08 కోట్ల విలువైన వ్యక్తిగత డెత్ క్లెయిమ్‌లను పరిష్కరించింది. ఒక్కో క్లెయిమ్ సగటు విలువ సుమారు రూ.15 లక్షలుగా ఉంది. నాన్-ఇన్వెస్టిగేటెడ్ క్లెయిమ్‌లకు సంబంధించి చివరి డాక్యుమెంట్ అందిన తేదీ నుంచి సగటు సెటిల్మెంట్ సమయం కేవలం ఒక్క రోజుగా ఉందని సంస్థ తెలిపింది. క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేసేందుకు మొబైల్ యాప్, వాట్సాప్, చాట్‌బాట్, వెబ్‌సైట్ ద్వారా క్లెయిమ్‌లను నమోదు చేసుకోవడంతో పాటు వాటి స్థితిని ట్రాక్ చేసే సదుపాయాలను అందిస్తోంది. 'క్లెయిమ్ ఫర్ షూర్' కార్యక్రమం కింద అర్హత కలిగిన క్లెయిమ్‌లకు ఒక్క రోజులోనే రూ.75 కోట్ల చెల్లింపులు చేసినట్లు వెల్లడించింది. కస్టమర్ల ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తూ డిజిటల్ ప్రక్రియలను మరింత బలోపేతం చేస్తున్నామని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ (అండర్‌రైటింగ్ అండ్ రిటైల్ క్లెయిమ్స్) సారంగ్ గోఖలే తెలిపారు.

రెండు రోజుల్లోనే గ్యాస్ సిలిండర్ డెలివరీ

ఆగిరిపల్లి, మహానగర్



ఖాళీ సిలిండర్ ఉన్న వినియోగదారులు వెంటనే గ్యాస్ బుక్ చేసుకుని రెండు రోజుల్లోనే నిండు సిలిండర్ పొందవచ్చని శ్రీ భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ అధినేత పాలడుగు శ్రీనివాసులు తెలిపారు. పశ్చిమాసియా పరిస్థితుల నేపథ్యంలో గత మార్చి 3న వినియోగదారులకు ముందస్తు జాగ్రత్తలు సూచించామని, మార్చి 13 తర్వాత ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల్లోనూ చుట్టుపక్కల గ్యాస్ కంపెనీలతో పోలిస్తే మెరుగైన సేవలు అందించామని చెప్పారు. ఆ సమయంలో పది రోజుల్లోనే 2,000 మందికి పైగా వినియోగదారులు అదనపు గ్యాస్ సిలిండర్లను పొందారని తెలిపారు. ప్రస్తుతం బుకింగ్ చేసిన రెండు రోజుల్లో సిలిండర్ అందిస్తున్నామని, సిలిండర్ తీసుకున్న 25 రోజుల తర్వాత మళ్లీ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని శ్రీనివాసులు వెల్లడించారు.

మద్యం దుకాణాల రెన్యువల్ గడువు పొడిగింపు

అమరావతి, మహానగర్

2026--27 ఎక్సైజ్ సంవత్సరానికి ఏ4 మద్యం దుకాణాల రెన్యువల్ గడువును ప్రభుత్వం మరో రెండు రోజులు పొడిగించింది. ఏ4 దుకాణాల యజమానుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 23 వరకు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా 3,650 ఏ4 మద్యం దుకాణాలను నోటిఫై చేయగా, రెన్యువల్ ఆర్ఈటీ, దరఖాస్తు ఫీజు కింద రూ.933.44 కోట్ల డిమాండ్‌కు సెప్టెంబర్ 21 రాత్రి 7.15 గంటల వరకు రూ.676 కోట్లు వసూలయ్యాయి. వార్షిక ఆర్ఈటీ కింద రూ.2,454.76 కోట్ల డిమాండ్‌కు రూ.441 కోట్లు, పర్మిట్ రూమ్ ఆర్ఈటీ కింద రూ.249.15 కోట్ల డిమాండ్‌కు రూ.62 కోట్లు వసూలైనట్లు అధికారులు తెలిపారు. రెన్యువల్ ఆర్ఈటీ, వార్షిక ఆర్ఈటీ, పర్మిట్ రూమ్ ఆర్ఈటీల కింద మొత్తం వార్షిక డిమాండ్ రూ.3,637.35 కోట్లుగా ఉంది. ఏ4 దుకాణాల నిర్వాహకులకు అదనపు సమయం కల్పించేందుకు ప్రభుత్వం రెన్యువల్ గడువును సెప్టెంబర్ 23 వరకు పొడిగించింది.

కృత్రిమ కాళ్లతో విద్య కొనసాగిస్తున్న దివ్యాంగ బాలలు అభినందనీయం

ఆగిరిపల్లి, మహానగర్



పుట్టుకతో లేదా ప్రమాదాల్లో కాళ్లు కోల్పోయిన దివ్యాంగ బాలలు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న ఆధునిక సాంకేతికతతో కూడిన కృత్రిమ కాళ్లను వినియోగిస్తూ విద్యాభ్యాసం కొనసాగించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316డి గవర్నర్ ఎన్వీవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. మండలంలోని తోటపల్లిలోని హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో అమెరికాకు చెందిన దివంగత ఇమ్మాది రామకృష్ణ రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, కుమారులు శ్యామ్, నిఖిల్ అందించిన ఆర్థిక సహాయంతో సోమవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ఎనిమిది మంది దివ్యాంగ బాలలకు కృత్రిమ కాళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ 316 డి ఆర్థిక సహకారంతో హీల్ సంస్థ ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరంలో 100 మందికి కృత్రిమ కాళ్లు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ టి. దుర్గా మల్లేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కృత్రిమ అవయవ విభాగం చైర్మన్ జోస్యుల శ్రీరామ్ పవన్, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 273 | పేజీలు : 8 | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | వెల : 6-00



యూపీఐ ఛార్జీలు వద్దు

- కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి
- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

5



సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు
- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు

5

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం



- కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యం
- నారావారిపల్లె జన్మను ఇస్తే.. కుప్పంరాజకీయ జీవితాన్ని ఇచ్చింది
- గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం
- కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలన్నీ చేస్తున్నాం

చిత్తూర్

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని నిరంతరం పనిచేస్తున్నామని ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యమని అందుకోసం పనిచేస్తూనే ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు కుప్పంలో సీఎం చంద్రబాబు సోమవారం పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కుప్పంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి. రూ.3.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటిరీయల్ రికవరీ సెంటర్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు. 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న మల్లనూర్ జూనియర్ కాలేజీ పనులకు భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి. కుప్పం మున్సిపాలిటీ లో రూ.38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల పీఎం - మిగతా4లో

డీఎస్సీపై దమ్ముంటే అసెంబ్లీకి రండి..

దాడులెందుకు?

- గురువులపై దాడులను చూస్తూ ఊరుకోబోమని సీఎం చంద్రబాబు హెచ్చరిక
- డీఎస్సీ నియామకాలపై అభ్యంతరాలుంటే కోర్టుకు వెళ్లాలని సూచన
- రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తే తోకలు కత్తిరిస్తామని వ్యాఖ్య

5

రామ మందిరంలో భారీ కుంభకోణం

- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- ట్రస్టు ఉన్నత పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు



5

పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

- అక్టోబర్ 20 నుంచి భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు
- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్
- దసరా పండగ నుంచి అమల్లోకి భారత్-కివీస్ ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుందని వెల్లడి
- ఈ డీల్ ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం



5

రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ



అమరావతి, మహానగర్

ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫకృద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు. గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని - మిగతా4లో

- మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్
- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి

ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న

వాయుగుండం

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం
- ప్రస్తుతం విశాఖకు 470 కి.మీ. దూరంలో కేంద్రీకృతం
- రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే సూచన
- సెప్టెంబర్ 23న రాత్రి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరం దాటే అవకాశం



5

జూనియర్ డాక్టర్లకు తీపి కబురు



- స్టైపెండ్ పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ఎంబీబీఎస్, బీడీఎస్‌లకు 10 శాతం స్టైపెండ్ పెంపు
- పీజీలకు 5శాతం స్టైపెండ్ పెంపు
- సూపర్ స్పెషాలిటీకి 3.5 శాతం స్టైపెండ్ పెంపు
- స్టైపెండ్ పెంపుతో ప్రభుత్వంపై రూ.34.08కోట్ల అదనపు భారం



డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం.. జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యే అవకాశం

5

ప్రజల భద్రతే లక్ష్యం.. ప్రాణ రక్షణే ధ్యేయం





ఆపరేషన్ త్రిశూల్‌కు శ్రీకారం

డ్రగ్స్‌కు అడ్డుకట్ట.. మహిళలకు భద్రత.. రోడ్లపై ప్రాణాలకు రక్షణ

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు

విజయవాడ, మహానగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజల భద్రత, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లాలో "ఆపరేషన్ త్రిశూల్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ, మహిళలపై నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల కట్టడిపై సమగ్ర కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సీపీ ఎస్‌వీ రాజశేఖర్‌బాబుతో కలిసి నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు అంశాలను వేర్వేరు కార్యక్రమాలుగా కాకుండా సమగ్ర ప్రజా భద్రతా చర్యగా అమలు చేయాలని, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగదారులను గుర్తించడంతో పాటు వారు తిరిగి మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా కౌన్సెలింగ్, పునరావాసం, పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళలకు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్, వేగవంతమైన స్పందన, రిపీట్ ఆఫెండర్లపై నిఘా పెంచాలని సూచించారు. విద్యాసంస్థలు, కార్యాలయాలు, మహిళా శిశు సంక్షేమ శాఖలతో సమన్వయాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు 1,122 నుంచి 557కు తగ్గి 50.4 శాతం క్షీణించగా, ప్రమాద మరణాలు 426 నుంచి 285కు తగ్గాయని, 33.1 శాతం తగ్గుదలతో 141 ప్రాణాలను కాపాడగలిగామని చెప్పారు. అయినప్పటికీ 285 మరణాలు 285 కుటుంబాలకు తీరని విషాదమని, ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా చూడటమే తదుపరి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి తీవ్రమైన ప్రమాదాన్ని సమగ్రంగా విశ్లేషించి ప్రమాద స్థలానికి పోలీసులు, అంబులెన్స్, రోడ్ సేఫ్టీ, ఎన్‌హెచ్ రెస్పాన్స్ వాహనాలు చేరుకున్న సమయం, రహదారి లోపాలు, లైటింగ్, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించాలని ఆదేశించారు. ఒకే కారణంతో అదే ప్రాంతంలో ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆపరేషన్ త్రిశూల్ సమన్వయ కమిటీ కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి నెలా ఫలితాలను సమీక్షించాలని సూచించారు. డ్రగ్ పాజిటివిటీ, పునరావాసం పొందిన వారి పరిస్థితి, మహిళా భద్రతా ప్రాంతాల్లో నేరాల సంఖ్య, అత్యవసర స్పందన సమయం, బ్లాక్‌స్పాట్లలో ప్రమాదాలు, మరణాలు వంటి ఫలితాలను ప్రాతిపదికగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి కుటుంబానికి భరోసాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సీపీ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ 2024 ఆగస్టు--2025 జూలైతో పోలిస్తే 2025 ఆగస్టు--2026 జూలై మధ్య మొత్తం నేరాలు 6,814 నుంచి 5,692కు తగ్గాయని, 16.5 శాతం క్షీణత నమోదైందని తెలిపారు. ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలో ఎన్‌డీపీఎస్ కేసులు 86 నుంచి 16కు తగ్గి 81.4 శాతం క్షీణత నమోదైందన్నారు. డ్రగ్స్ వినియోగంపై 5,663 మందికి పరీక్షలు నిర్వహించగా 1,287 మందిలో గంజాయి వినియోగం పాజిటివ్‌గా తేలిందని, 907 మందికి కౌన్సెలింగ్, పునరావాసం కల్పించగా 794 మంది తదుపరి పరీక్షల్లో నెగెటివ్‌గా నమోదయ్యారని వివరించారు. మహిళలపై నేరాలు 1,281 నుంచి 1,092కు తగ్గి 14.8 శాతం క్షీణత నమోదైందన్నారు. యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచడం, మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించడమే ఆపరేషన్ త్రిశూల్ లక్ష్యాలని తెలిపారు. అనంతరం కలెక్టర్, సీపీ త్రిశూల్ ప్రచార గోడపత్రికను ఆవిష్కరించి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీపీలు కేజీవీ సరిత, జి.రామకృష్ణ, డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రవణ్‌బాబు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా బేగం, పోలీస్, రవాణా, వైద్య శాఖల అధికారులు, ఈగల్, త్రిశూల్ బృందాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీఎస్సీపై దమ్ముంటే అసెంబ్లీకి రండి.. దాడులెందుకు?

"డీఎస్సీ నియామకాలపై దమ్ముంటే, ఆధారాలుంటే చర్చించడానికి అసెంబ్లీకి రండి.. వాస్తవాలతో మీ నోరు మూయిస్తాం. అంతేగానీ, ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులపై దాడులు చేయడమేంటి?" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇవాళ విజయవాడలో జరిగిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. గురువులపై 'గొడ్డలి పార్టీ' దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం కుప్పంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, నియామక ప్రక్రియపై అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉండగా, భౌతిక దాడులకు దిగడం రౌడీయిజానికి నిదర్శనమని మండిపడ్డారు.

గురువులపై దాడులు బరితెగింపే

ఉపాధ్యాయులపై దాడులు చేయడం దారుణమని, ఇది వారి బరితెగింపు చర్యలకు నిదర్శనమని చంద్రబాబు అన్నారు. "డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు తమవి కష్టార్జితమని చెబుతున్నారు. క్రీడల్లో పతకాలు సాధించి, నిబంధనల ప్రకారమే ఉద్యోగాలు పొందారు. అలాంటి వారిని ఫేక్ అనడం, వారిపై దాడులకు దిగడం ఎంతవరకు సమంజసం? మీడియా ముసుగులో కుప్పంలో ఓ వైసీపీ అనుకూల రిపోర్టర్ ఆర్మీలో పనిచేసి వచ్చిన ఉపాధ్యాయుడిపైనే దాడికి పాల్పడ్డాడు. ఇది వారి అరాచక మనస్తత్వానికి అద్దం పడుతోంది. తమను ఫేక్ అని అవమానించడాన్ని ప్రశ్నించినందుకు రౌడీలతో దాడులు చేయిస్తారా? గురువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

పారదర్శక నియామకాలే మా ట్రాక్ రికార్డ్

తమ ప్రభుత్వ హయాంలో డీఎస్సీ నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "నా పాలనలో 14 సార్లు డీఎస్సీ నిర్వహించాం. ఎక్కడా అవినీతికి, లీకేజీలకు తావులేకుండా పూర్తిచేశాం. మెగా డీఎస్సీ - 2025ను అడ్డుకోవడానికి ఏకంగా 355 పిటిషన్లు వేసినా, వాటన్నింటినీ అధిగమించి చట్టబద్ధంగా నియామకాలు చేపట్టాం. ఏడాది తర్వాత ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారు" అని విమర్శించారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందిన వారికి గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన సర్టిఫికెట్ల ఆధారంగానే నియామకాలు జరిగాయని గుర్తుచేశారు.

"సర్టిఫికెట్లు ఇచ్చింది మీరు.. వాటి ఆధారంగా ఉద్యోగాలు పొందితే ఫేక్ అంటారా? కుక్క తోక వంకర అన్నట్టుగా ఉంది వీరి వ్యవహారం" అని ఎద్దేవా చేశారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఆరోపణలపై ఉపాధ్యాయులే స్వయంగా కర్నూలు కొండారెడ్డి బురుజు, విజయవాడ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, తమ ఉద్యోగాలు కష్టార్జితమని నినదించారని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం తరపున ఇద్దరు మహిళా అధికారులు కూడా వాస్తవాలను వివరించారని, అయినా వైసీపీ నేతలు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. "ఆరోపణలు చేసేవారికి దమ్ముంటే అసెంబ్లీకి రండి. సాక్ష్యాధారాలతో సమాధానం చెప్పి, వారి అబద్ధాలు తేలుస్తాం" అని సవాల్ విసిరారు.

రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని, ఎన్నికల్లో ఓడిపోయినా ఆ పార్టీ నేతల హింసాత్మక ధోరణి మారలేదని చంద్రబాబు విమర్శించారు. "కుప్పంలో నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలిచ్చి రక్తాభిషేకాలు చేసే సంస్కృతి వారిది. రాజకీయ ముసుగులో ఇలాంటి రౌడీయిజాన్ని ఉపేక్షించం. వారి తోకలు కత్తిరిస్తాం. ఈ ప్రక్రియ కుప్పం నుంచే మొదలవ్వాలి" అని హెచ్చరించారు. అమరావతిని శ్మశానం అన్నవారు, నేడు అది అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వార్డు, ప్రతి పంచాయతీలో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

జూనియర్ డాక్టర్లకు తీపి కబురు

జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం తీపికబురు అందించింది. జూనియర్ డాక్టర్లకు స్టైపెండ్? పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్‌లకు 10శాతం స్టైపెండ్ పెంచింది. పీజీలకు ఐదు శాతం పెంచుతున్నట్టు తెలిపింది. పీజీ వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీకి 3.5 శాతం స్టైపెండ్? పెంచేలా నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. ప్రతీ ఏటా 3.5 శాతం చొప్పున స్టయిఫండ్ పెంపుదల ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి వీరపాండ్యన్ ఇచ్చిన ఉత్తర్వులో వెల్లడించారు. ఈ స్టైపెండ్? పెంపుతో ప్రభుత్వంపై రూ. 34.08 కోట్ల అదనపు ఖర్చు పెరగనుంది. ఎంబీబీఎస్?, బీడీఎస్‌లకు జనవరి ఒకటి 2026 నుంచి 28వేల 497రూపాయలు పెంచుతున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ వైద్య ఉపాధ్యాయులు, సీనియర్ రెసిడెంట్లు, పని గంటలు ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించిన మరికొన్ని సమస్యలతో పాటు, 1.1.2026 నుంచి పీజీలు, సూపర్?-స్పెషాలిటీ పీజీలు, వీణూ, ణచీదీ విద్యార్థులకు చెల్లించాల్సిన స్టైపెండ్?లను పెంచాలనే డిమాండ్‌తో సహా పలు అంశాలను లేవనెత్తుతూ సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ అంశంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలతో సమస్యను పరిశీలించిన ప్రభుత్వం ూూజీఖణూతో చర్చలు జరపడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఆకమిటీ సిఫార్సుల మేరకు ఈ పెంపుదల ఉత్తర్వులు ఇచ్చింది. స్టైపెండ్?లపై ప్రస్తుతం ఉన్న ఖర్చుకు అదనంగా, ఏటా సుమారు ?34.08 కోట్ల ఆర్థిక భారం ప్రభుత్వంపై పడనుంది. ఈపెంపుదల తర్వాత 01.01.2027 నుంచి అమలులోకి వచ్చేలా ఏటా 3.5% చొప్పున పెంపు ఉంటుందని ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఉత్తర్వులలో స్పష్టం చేశారు. ఈమేరకు రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు అమలు కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరం వైపు దూసుకొస్తోంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సోమవారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం ఈ వాయుగుండం ఒడిశాలోని పూరీకి ఆగ్నేయంగా 310 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు తూర్పు ఆగ్నేయంగా 310 కిలోమీటర్ల దూరంలో ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లోని కళింగపట్నానికి 390 కిలోమీటర్లు, విశాఖపట్నానికి తూర్పున 470 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై కొనసాగుతోంది. రాబోయే 24 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత కూడా ఇదే దిశలో కదులుతూ సెప్టెంబర్ 23వ తేదీ రాత్రి నుంచి 24వ తేదీ తెల్లవారుజాము మధ్యలో తీవ్ర వాయుగుండంగానే ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాలను దాటుతుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య ఇది తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతాల అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను ప్రారంభించిన చంద్రబాబు.కార్యక్రమానికి హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మాట్లాడారు ప్రజలు మాట్లాడుతూ మీ పాలనలో అద్భుతంగా సంక్షేమం కొనసాగుతున్నదని అన్ని పథకాలు నేరుగా అందుతున్నాయని లబ్ధిదారులు అన్నారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుప్పం చంద్రబాబు పర్యటంలో తరలివచ్చారు గత పర్యటనలకు భిన్నంగా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన కొనసాగింది నిత్యం ప్రజలతో మమేకమవుతూ చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలకు నాయకులతో మాట్లాడుతూ వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు అక్కడే ఉన్న అధికారులకు పార్టీ నాయకులకి కార్యకర్తలకు వెంటనే సహాయం చేయాలని చంద్రబాబు ఆదేశించారు

ఏ పని చేయాలన్నా కుప్పం నుంచే నాంది పలుకుతాం.

నారావారి పల్లె నాకు జన్మను ఇస్తే కుప్పం నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. కుప్పంలో సీఎం మాట్లాడుతూ.. ఏ పని చేయాలన్నా కుప్పం నుంచే నాంది పలుకుతాం.

గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలన్నీ చేస్తున్నాం. హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పానికి నీరు తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగాం.

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరవు పరిస్థితులు నెలకున్నాయి. త్వరలో యామిగాని పల్లి, మనపల్లి ప్రాంతాల్లో రిజర్వాయర్లను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం.

కుప్పంలో 550 పైగా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను లిఫ్ట్ ఇరిగేషన్, పైపులైన్లతో అనుసంధానం చేస్తాం.

పశుదాణాకు కూడా ఇబ్బంది లేకుండా కార్యాచరణ చేపట్టాం.

రాష్ట్రంలో ప్రకృతి సేద్యం, పీఎండీఎస్ విధానాల ద్వారా ఎల్ నినోను మన రైతులంతా ఎదుర్కోవాలి.

మైక్రో ఇరిగేషన్ ద్వారా ఉద్యాన పంటలను కూడా సాగు చేసేలా చర్యలు చేపట్టాం. ఈ ఏడాది మన రిజర్వాయర్లలో తక్కువ నీరు ఉంది. మిగిలిన నీటిని సద్వినియోగం చేసుకోవాలి.

చిరు ధాన్యాల పంటల ద్వారా తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే ఆస్కారం ఉంది. పశుపోషణ, పౌల్ట్రీ లాంటి అంశాలపై దృష్టి సారించటం ద్వారా ఎక్కువ ఆదాయాన్ని రైతులు, మహిళలు సాధించే అవకాశం ఉంటుంది. రెండు నెలల క్రితం పర్యటనకు వచ్చినప్పుడు కుప్పంలో రూ. 7939 కోట్ల విలువైన పనులు ప్రాజెక్టుల శంకుస్థాపన చేశాం. ఇప్పుడు మళ్లీ కుప్పం మున్సిపాలిటీలో రూ. 38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేశాం. అలాగే రూ.289 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా భూమి పూజ నిర్వహించాం. రూ.3.30 కోట్ల సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ, మెటిరియల్ రికవరీ ప్లాంట్ ప్రారంభించాం. వ్యవసాయ ఫీడర్ల కోసం 14-15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించాం.రూ.10 కోట్లతో 35 పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులు, ఎన్ఎఎసీ భవనంలో మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించుకున్నాం.

రూ.2 కోట్లతో స్థానిక ఉత్పత్తులను విక్రయించుకునేలా ఆధునిక రైతు బజార్ నిర్మిస్తాం. రూ.13 కోట్ల వ్యయంతో కుప్పం ఆర్డీఓ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాలను కూడా నిర్మిస్తున్నాం.

అలాగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను రూ.15 కోట్ల వ్యయంతో చేపడతాం. రూ.8 కోట్ల వ్యయంతో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో హైమాస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నాం. రూ.184 కోట్ల వ్యయంతో మున్సిపాలిటీ పరిధిలో అండర్ గ్రౌండ్ యుటిలిటీని నిర్మించాలని నిర్ణయించాం.

హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా బీరువాని పల్లె వద్ద రూ.45 కోట్లతో ఓ రిజర్వాయర్ నిర్మిస్తాం.

మల్లనూరు దగ్గర రూ.27 కోట్ల వ్యయంతో ఓ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తాం. రూ. 16 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మించేలా, హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నాం. కుప్పం మార్కెట్ యార్డులో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు డిజిటల్ లిటరసీతో పాటు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా శిక్షణ అందిస్తున్నాం. కుప్పంలోనూ 8500 మంది మహిళలకు శిక్షణ అందుతోంది. కుప్పంలో 32 పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. రెండేళ్లలో పరిశ్రమలు, అనుబంధ కార్యక్రమాలతో యువతకు ఉద్యోగాలు ఉపాధి వచ్చింది.

స్థానికంగా వచ్చిన పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు వచ్చేలా నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. బిర్లా ఇనిస్టిట్యూట్ ఇప్పటికే నైపుణ్య శిక్షణ ఇస్తోంది. మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్య శిక్షణ అందిస్తాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ



-మొదటిపేజీ తరువాయి

మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన గ్రామీణ్) నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక ప్రకటన చేశారు. ఈ ఒప్పందం అక్టోబర్ 20 నుంచి (దసరా పండుగ రోజున) అమల్లోకి రానుందని వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే న్యూజిలాండ్‌కు ఎగుమతి చేసే భారతీయ వస్తువులపై ఎలాంటి టారిఫ్‌లు ఉండవని స్పష్టం చేశారు. 100 శాతం సుంకం వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో గోయల్ ఈ విషయాన్ని ప్రకటించారు.

'భారత్– న్యూజిలాండ్ ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యంలో మరో కీలక మైలురాయిని ముందుకు తీసుకెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. అదే భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడం. ఈ ఒప్పందం 2026 అక్టోబర్ 20న అంటే దసరా పండగ శుభ సందర్భంలో అమల్లోకి వస్తుంది. బలమైన, మరింత ఉన్నత లక్ష్యాలతో కూడిన ఆర్థిక భాగస్వామ్యాన్ని నిర్మించడంలో భారత్, న్యూజిలాండ్ దేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతను ఈ పరిణామం ప్రతిబింబిస్తుంది. చర్చల సమయంలో న్యూజిలాండ్ వాణిజ్య మంత్రి మెక్‌క్లే గొప్ప సహకారాన్ని అందించారు. అలాగే న్యాయమైన, సమానమైన, సమతుల్యమైన ఒప్పందం కోసం కృషి చేసిన భారత్, న్యూజిలాండ్ చర్చల బృందాలకు అభినందనలు' అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

ఈ ఏడాది జులైలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారత్‌లో పర్యటించడం, ప్రధాని నరేంద్ర మోదీ న్యూజిలాండ్‌ను సందర్శించడం వల్ల ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు బలమైన రాజకీయ ఊతం లభించిందని



పీయూష్ గోయల్ అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలు భారత్, న్యూజిలాండ్‌ల ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని తెలిపారు. అలాగే ఎఫ్‌టీఏని త్వరగా అమలు చేయాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పాయని పేర్కొన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యం, 2030 రోడ్‌మ్యాప్ సహా ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే భారత్, న్యూజిలాండ్‌లు ఉమ్మడి లక్ష్యంతో ఉన్నాయని అన్నారు. భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడం ద్వారా ఈ లక్ష్యాలు వాస్తవ ఆర్థిక ఫలితాలుగా మారుతాయని వివరించారు.

ఇరుదేశాల ఎఫ్‌టీఏపై న్యూజిలాండ్ ప్రధాని హర్షం

మరోవైపు భారత్, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీటా) ఖరారైందని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సర్ సోమవారం ప్రకటించారు. సెప్టెంబరు ప్రారంభంలో పార్లమెంట్ ఆమోదం తెలపడంతో ఈ డీల్ అక్టోబర్‌లో అమల్లోకి రానుందని స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని, వ్యాపార వృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే న్యూజిలాండ్‌లో మరిన్ని ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని, వ్యాపారులకు అధిక ఆదాయాలను అందిస్తుందని అన్నారు.

'దాదాపు మూడేళ్ల క్రితం ఎన్నికల్లో గెలిస్తే మా మొదటి పదవీకాలంలోనే భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఫ్రీటా) కుదుర్చుకుంటానని నేను హామీ ఇచ్చాను. నేడు ఆ ఒప్పందాన్ని ఖరారు చేశాం. ఈ డీల్ వచ్చే నెల (అక్టోబరు)లో అమల్లోకి రానుంది. ఈ ఎఫ్‌టీఏ వల్ల ఎన్ని వ్యాపారాలు వృద్ధి చెందుతాయో, అలాగే ఆ వ్యాపారాలకు, అందులో పనిచేసే వారికి, మొత్తం దేశానికి కలిగే ప్రయోజనాల గురించి ఆలోచించడం ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. దీనివల్ల ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలు, వ్యాపారాలకు బలమైన వృద్ధి లభిస్తుంది' అని క్రిస్టోఫర్ లక్సన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

'కెనడాతో తదుపరి చర్చలు అక్టోబరు 5న'

మరోవైపు, కెనడాతో సంబంధాల గురించి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జఙ్ర్కూా) కోసం చర్చలను వేగవంతం చేయడానికి భారత్, కెనడాలు అంగీకరించాయని వెల్లడించారు. తదుపరి విడత చర్చలు అక్టోబర్ 5న ప్రారంభం కానున్నాయని తెలిపారు. రాబోయే 90 రోజులు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక నిర్ణయాత్మక కాలం కాగలదని పేర్కొన్నారు. శుక్రవారం ముంబయిలో కెనడా వాణిజ్య శాఖ మంత్రి మనిందర్ సిద్ధూతో కలిసి ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై నాలుగో విడత చర్చలను పూర్తి చేసినట్లు చెప్పారు. చర్చలు ఫలప్రదంగా సాగాయని పేర్కొన్న గోయల్, చర్చల వేగాన్ని పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయని అన్నారు.

సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్ ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్?ను తిరిగి విచారణ చేపట్టాలంటూ దిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివేశారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ దిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్?ను దాఖలు చేశారు.

"భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 175(3)ను పాటించకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పించకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వులో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యామ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది." అని న్యాయమూర్తి అన్నారు.

'ఆ చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదు'



ఫిర్యాదులో గుర్తించదగిన నేరం జరిగినట్లు వెల్లడైందా లేదా అనే ప్రధాన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే మేజిస్ట్రేట్ పౌరసత్వం అనే అంశం వైపు మళ్లారని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా దీనిలా కింద ప్రాసీడింగ్స్ నిర్వహించడం అనే చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే తాజా వాదనలు విన్న న్యాయస్థానం కారణాలతో కూడిన ఉత్తర్వు జారీ చేయాలని మేజిస్ట్రేట్‌కు తిరిగి పంపింది. ఈ కేసు తదుపరి విచారణ కోసం సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు. ఈ తీర్పును దిల్లీ కోర్టు తాజాగా పక్కనబెట్టడంతో దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.

అసలు ఈ కేసు ఏంటంటే?

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్? కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతంలో బీజేపీ నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని అందులో పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని చెప్పారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని రాసుకొచ్చారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని ఆరోపించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటి?" అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.

మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై ఆంక్షలు విధించిన అమెరికా, మరోసారి అదే దారిలో పయనిస్తోంది. ఈసారి రష్యా నుంచి చౌకగా ముడిచమురు కొనుగోలు చేస్తోందనే సాకుతో ఏకంగా 100 శాతం టారిఫ్‌లు విధించేందుకు సిద్ధమైంది. అయితే అమెరికా అసలు ఉద్దేశం రష్యాను కట్టడి చేయడమా? లేక ఆసియాలో మరో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్‌ను అడ్డుకోవడమా? ఈ ఒత్తిళ్లకు భారత్ తలొగ్గుతుందా? ఇప్పుడు తెలుసుకుందాం.

రష్యా నుంచి ఇంధనం కొనే దేశాలపై 100 శాతం టారిఫ్ విధించే అధికారం

భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా మరోసారి ఆంక్షల అస్త్రాన్ని తెరపైకి తెచ్చింది. రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోలు చేయకుండా అడ్డుకోవడమే లక్ష్యమంటూ టారిఫ్‌ల పేరిట బెదిరింపులకు పాల్పడుతోంది. అయితే భారత్‌ను మరో చైనాలా మారనివ్వకూడదనే వ్యూహంతోనే వాషింగ్టన్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు విధించగా, సరిగ్గా 25 ఏళ్ల క్రితం 2001 సెప్టెంబర్‌లో నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం వాటిని ఎత్తివేసింది. కానీ 25 ఏళ్ల తర్వాత అమెరికా మళ్లీ భారత్‌పై చర్యలకు సిద్ధమైంది. యూఎస్ కాంగ్రెస్ ఉభయ సభల ఆమోదం పొందిన 'లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'పై సెప్టెంబర్ 19న అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. దీని ప్రకారం రష్యా నుంచి ఇంధనం కొనే దేశాలపై 100 శాతం మేర టారిఫ్‌లు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి దక్కుతుంది. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం రష్యా ఇంధనాన్ని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న చైనా, భారత్‌లే అన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

ఇరు దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం

ఈ చర్యలు విజయవంతం అవుతాయా లేదా అన్నది పక్కన పెడితే ఇవి ఇరు దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ బిల్లు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల పరిణామాలకు దారితీయొచ్చని భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఏడాది కాలంగా అమెరికా–భారత్ సంబంధాలకు తగులుతున్న ఎదురుదెబ్బల్లో ఈ ఆంక్షల బిల్లు అతిపెద్దది కావొచ్చని ప్రముఖ విదేశాంగ విధాన



నిపుణుడు మైఖేల్ కుగెల్‌మన్ ఎక్స్ లో పేర్కొన్నారు. 1998లో అణుశక్తిగా మారాలనే అత్యున్నత లక్ష్యం కోసం ఆంక్షలు ఎదుర్కొన్న భారత్ 2026లో మాత్రం కేవలం తన రోజువారీ ఇంధన అవసరాలు తీర్చుకుంటున్నందుకు టారిఫ్‌ల ముప్పు ఎదుర్కొంటోంది. ట్రంప్ ప్రభుత్వం భారత్‌ను ఎందుకు లక్ష్యంగా చేసుకుందనే విషయాన్ని పరిశీలిస్తే దీని వెనుక ఉన్న ప్రధాన కారణం భవిష్యత్తులో భారత్ మరో చైనాలా, అంటే అమెరికాకు సవాల్ విసిరే ఆసియా దిగ్గజంగా మారకూడదనే వ్యూహమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

మార్చిలో భారత్‌లో పర్యటించిన అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి క్రిస్టోఫర్ లాండౌ వ్యాఖ్యలు ఈ వాదనకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. 20 ఏళ్ల క్రితం చైనాతో చేసిన తప్పును భారత్‌తో చేయదల్చుకోలేదని ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారు. తాము మార్కెట్లను అభివృద్ధి చేసుకునే అవకాశం ఇస్తే, ఆ తర్వాత మీరు వాణిజ్యపరంగా మమ్మల్నే దెబ్బకొడతారు అని ఆయన అన్నారు.

భారత్ మరో చైనాలా అమెరికాకు సవాల్ విసరకూడదనే వ్యూహం

అమెరికా చైనాతో చేసిన ఆ తప్పు ఏంటి అనే విషయాన్ని పరిశీలిస్తే 1970వ దశకం నుంచి అమెరికా, చైనాకు సాంకేతికత, పెట్టుబడులు, మార్కెట్ యాక్సెస్ ఇస్తూ ప్రోత్సహించింది. 1980లో అమెరికా ఆర్థిక వ్యవస్థలో కేవలం 7 శాతంగా ఉన్న చైనా జీడీపీ, 2025 నాటికి 19.5 ట్రిలియన్ డాలర్లకు చేరడం సహా అమెరికా ఆర్థిక వ్యవస్థలో 64 శాతానికి చేరింది. ప్రపంచ తయారీ రంగంలో చైనా వాటా 3 శాతం నుంచి 31.8 శాతానికి పెరిగింది. చైనా అభివృద్ధి చెందితే ప్రజాస్వామ్య దేశంగా మారుతుందని అమెరికా భావించగా అది రాజకీయంగా, ఆర్థికంగా అతిపెద్ద శత్రువుగా పరిణమించింది. అందుకే ఆ తప్పును రిపీట్ చేయకూడదని, భారత్‌ను తన ప్రయోజనాలకు అనుకూలమైన భాగస్వామిగా మాత్రమే ఉంచాలని అమెరికా భావిస్తోంది.

ముడిచమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడిన భారత్

అయితే నాటో కూటమి దేశాల మాదిరిగా అమెరికా ఆధిపత్యానికి భారత్ తలొగ్గే పరిస్థితి లేదు. భారత విదేశాంగ విధానం ఎప్పుడూ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి ఆధారంగానే సాగుతోంది. 140 కోట్ల మంది భారతీయుల ఇంధన భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యమని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తరచూ స్పష్టంగా చెబుతూనే ఉన్నారు. ఇంధన లభ్యత, సరసమైన ధరలు, మార్కెట్ పరిస్థితుల ఆధారంగానే భారత్ నిర్ణయాలు ఉంటాయని అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ ఇటీవల తేల్చిచెప్పారు. 2024–25 నాటికి తమ ముడిచమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడిన భారత్‌కు రష్యా నుంచి వచ్చే చౌక చమురును వదులుకోవడం సాధ్యం కాదన్నారు.

మరి అమెరికా ఒత్తిడిని భారత్ తట్టుకోగలదా అంటే 1998లో ఆంక్షలు విధించినప్పుడు భారత్ కుంగిపోలేదు. స్వదేశీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటూనే అమెరికాతో సంబంధాలు కొనసాగించింది. చివరకు 2001లో అమెరికానే దిగివచ్చి ఆంక్షలు ఎత్తివేసింది. 2008 ఇండో– ఖూ అణు ఒప్పందంతో భారత్‌ను అణుశక్తిగా గుర్తించింది. ఇప్పుడు కూడా భారత్ ఈ టారిఫ్ బెదిరింపులను అధిగమించాల్సి ఉంది. తన ఇంధన, సైనిక వనరులను వైవిధ్యపర్చుకుంటూ తయారీ రంగాన్ని బలోపేతం చేసుకోవాలి. అమెరికా సైతం ఒక విషయాన్ని గుర్తించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంధం అనేది పరస్పర ప్రయోజనాలపై ఆధారపడి ఉండాలని, ఆధిపత్యం చలాయిస్తే కుదరదని స్పష్టం చేస్తున్నారు. భారత్‌ను భయపెట్టి రష్యా చమురును ఆపాలని చూస్తే, అది ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీయడమే తప్ప భారత్ ఎదుగుదలను ఆపలేదని పేర్కొంటున్నారు.

యూపీఐ ఛార్జీలు వద్దు..

యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ఇతర అదనపు ఛార్జీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికే అత్యల్ప లాభాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఈ అదనపు భారం తమ మనుగడను దెబ్బతీస్తుందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏఐఎంఆర్ఏ లేఖ రాసింది. దేశవ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా చిన్న, మధ్య తరహా మొబైల్, ఎలక్ట్రానిక్స్ రిటైలర్లకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తాము కేవలం 0.75% నుంచి 1.5% నికర లాభాలతో వ్యాపారాలు సాగిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై 0.4% ఎండీఆర్ విధిస్తే అది నేరుగా తమ లాభాలను హరిస్తుందని పేర్కొంది. ఉదాహరణకు, నెలకు రూ. 10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు యూపీఐ లావాదేవీలు జరిపే రిటైలర్‌పై ప్రతి నెలా రూ.4,000 నుంచి రూ. 16,000 వరకు అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది. విక్రయాలు పడిపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడంతో మొబైల్ రిటైల్ రంగం ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉందని అసోసియేషన్ తెలిపింది. దీనికి తోడు స్మార్ట్‌ఫోన్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, 2025లో రూ. 10,000కు లభించిన ఎంట్రీ–లెవల్ స్మార్ట్‌ఫోన్ ధర ప్రస్తుతం రూ. 17,000కు చేరిందని, 2026 డిసెంబర్ నాటికి ఇది రూ. 20,000కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో చిన్న, మధ్య తరహా రిటైలర్లకు యూపీఐ ఎండీఆర్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని, తక్కువ ఖర్చుతో కూడిన డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను కొనసాగించాలని ఏఐఎంఆర్ఏ ప్రభుత్వాన్ని కోరింది. ఫీజుల నిర్మాణంపై నిర్ణయం తీసుకునే ముందు వాణిజ్య సంఘాలతో సంప్రదింపులు జరపాలని విజ్ఞప్తి చేసింది.

డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం..

జపోరిఝియాపై భీకర దాడులు

రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్ఠకు చేరాయి. ఆదివారం నాడు రష్యా భూభాగంపై ఉక్రెయిన్ వెయ్యికి పైగా డ్రోన్లతో భారీ దాడికి పాల్పడటంతో, మాస్కో ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన జపోరిఝియాను లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు విరుచుకుపడుతున్నాయి. జపోరిఝియాలోని షాపింగ్ మాల్స్, నివాస సముదాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, ఇది మాస్కో నియంత్రణ కోల్పోయేలా చేసిందని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు పరస్పర దాడులకు తెగబడుతుండటంతో ప్రస్తుతం కాల్పుల విరమణకు ఉన్న అవకాశాలు క్షీణించాయి. మరోవైపు, ఈ వారం న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ క్రమంలో రష్యాతో ఉద్రిక్తతలను తగ్గించే మార్గాలపై చర్చించేందుకు జెలెన్‌స్కీ, ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం ఉందని సమాచారం

రామ మందిరంలో భారీ కుంభకోణం

అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో ఏకంగా 105 సార్లు విరాళాల అపహరణ జరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టుకు సిట్ తన నివేదికను సమర్పించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసుకు సంబంధించిన సిట్ నివేదికలోని కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా విరాళాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా రశీదులు జారీ చేసి, ఆ నగదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరుస్తారు. అయితే, ఈ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం దర్యాప్తు తుది దశకు చేరుకుందని, సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉందని మెహతా కోర్టుకు వివరించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామ్ శంకర్ యాదవ్ ఉన్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో రామ్ మందిర్ ట్రస్టులో కీలక మార్పులు చేశారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలు తప్పుకున్న అనంతరం, ఆలయ పరిపాలన కోసం సీఈఓ నేతృత్వంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నూతన సీఈఓగా నియమించారు. కాగా, సిట్ నివేదిక ప్రతిని తమకు అందజేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

రష్యా ఎన్నికల్లో పుతిన్ పార్టీ ఘనవిజయం

ఒకవైపు ఉక్రెయిన్‌తో ఐదేళ్లుగా సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న వేళ రష్యాలో జరిగిన తొలి పార్లమెంట్ ఎన్నికల్లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మద్దతు ఉన్న యునైటెడ్ రష్యా పార్టీ భారీ ఆధిక్యం సాధించింది. దేశంలో ఉక్రెయిన్‌తో యుద్ధానికి ప్రజల మద్దతు ఉందో లేదో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక పరీక్షలా భావించగా, క్రెమ్లిన్ (రష్యా ప్రభుత్వం) ఊహించిన విధంగానే పుతిన్ వర్గానికి స్పష్టమైన మెజార్టీ లభించింది. రష్యా ఎన్నికల సంఘం (రష్యా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్) వెల్లడించిన ప్రాథమిక ఫలితాల ప్రకారం అధికార యునైటెడ్ రష్యా పార్టీకి 57.83 శాతం ఓట్లు వచ్చాయి. మొత్తం 95 శాతానికిపైగా ఓట్లు లెక్కించగా కౌంటింగ్ ఇంకా సాగుతోంది. దీంతో అధికార పార్టీ విజయం ఖాయమైందనే చెబుతున్నారు. 2021లో చివరిసారిగా జరిగిన గత ఎన్నికల్లో ఈ పార్టీకి 49.8 శాతం ఓట్లు రాగా, ఈసారి ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నప్పటికీ ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకుందని చెబుతున్నారు.

స్టేట్ డ్యూమాలో 355 సీట్లు

రష్యా పార్లమెంటులోని దిగువ సభను స్టేట్ డ్యూమా అంటారు. స్టేట్ డ్యూమాలో సగం సీట్లకే ఎన్నికలు నిర్వహిస్తారు. మిగతా సగం సింగిల్ మెంబర్ నియోజకవర్గాల ద్వారా భర్తీ చేస్తారు. ఇందులో మొత్తం 450 సీట్లు ఉండగా వీటిల్లో 225 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం అధికార పార్టీ 225 సింగిల్ మెంబర్ నియోజకవర్గాల్లోనూ 208 చోట్ల ఆధిక్యంలో ఉంది. ఓవరాల్‌గా ప్రాథమిక ఫలితాల ప్రకారం యునైటెడ్ రష్యా పార్టీకి 450కు గానూ 355 సీట్లు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంటే దాదాపు మూడింట రెండొంతుల స్థానాల్ని ఈ పార్టీ గెలుచుకునే దిశగా సాగుతోంది. స్టేట్ డ్యూమాలో మెజార్టీ కోసం 301 సీట్లు గెలవాల్సి ఉంటుంది. యునైటెడ్ రష్యా 2003 నుంచి స్టేట్ డ్యూమాలో మెజార్టీ కొనసాగిస్తోంది. తాజా ఫలితాలు కూడా అదే ఆధిపత్యాన్ని సూచిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోటీలో ఉన్న ఇతర ప్రధాన ప్రతిపక్ష పార్టీల విషయానికి వస్తే కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ది రష్యన్ ఫెడరేషన్ (జఙ్రాఖీ) 13.8 శాతం సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ రష్యా (ఞణ్యూ=) 8.99 శాతం, న్యూ పీపుల్ పార్టీ 7.96 శాతం మేర ఓట్లను సాధించాయి. 'ఏ జస్ట్ రష్యా' పార్టీకి 4.96 శాతం ఓట్లు రాగా పార్లమెంటులోకి ప్రవేశం కూడా కోల్పోయింది. రష్యా పార్లమెంటులోకి ప్రవేశించాలంటే కనీసం 5 శాతం ఓట్లు పొందాల్సి ఉంటుంది. ఇక ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని పశ్చిమ దేశాలు విమర్శిస్తున్నాయి. ముఖ్యంగా విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా నియంత్రించిందని, పుతిన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్షాలు పోటీలో లేకుండా చేశారని ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా యుద్ధానికి వ్యతిరేకంగా 'శాంతి, స్వేచ్ఛ' అనే నినాదంతో పోటీలోకి దిగాలని భావించిన లిబరల్ పార్టీ 'యాబ్లోకో'ను కావాలనే పోటీ నుంచి తప్పించినట్లు మండిపడ్డాయి. ఎన్నికల నిబంధనలు ఉల్

ఈ నెల 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

5.05 లక్షల మంది పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు

సమన్వయ శాఖల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సెప్టెంబర్ 25న, ఆ రోజు వివిధ కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు అక్టోబర్ 5న మాప్-అప్ డే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. ఎ.శ్రవణ్ బాబు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం.. ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సమన్వయ శాఖల అధికారులతో సమావేశమై కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థలు కలిపి మొత్తం 3,125 విద్యాసంస్థల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని.. మొత్తం 5,05,473 మంది పిల్లలను ఈ కార్యక్రమం పరిధిలోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు వివరించారు. ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు, కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులకు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన పిల్లలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేలా సమీకరణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్బీఎస్కే ప్రోగామ్ ఆఫీసర్ డా. జి.మాధవి, డీఈవో ఎల్.చంద్రకళ, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా బేగం తదితరులు పాల్గొన్నారు.

లోకల్ పోల్స్‌కు కాంగ్రెస్ రెడీ

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని పూర్వవైభవం సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్నిర్మించే క్రమంలో 10 మంది సీనియర్ నేతలతో కూడిన రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ కమిటీకి సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ పీసీసీ చీఫ్ ఎన్. రఘువీరారెడ్డిని ఛైర్మన్‌గా, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలంను కన్వీనర్‌గా నియమించడం ద్వారా కాంగ్రెస్ తన పాత కాపులను, అనుభవజ్ఞులను మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు తగిన వేదికను సిద్ధం చేసింది.ఈ తాజా నియామకాల్లో ప్రధానంగా ఆకట్టుకుంటున్న అంశం రఘువీరారెడ్డి రీ-ఎంట్రీ. రాష్ట్ర విభజన అనంతరం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపిన ఆయన, గత కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక, వ్యవసాయ కార్యక్రమాలకే పరిమితమయ్యారు. అయితే, రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత నాయకుడిగా, సౌమ్యుడిగా ఆయనకున్న మంచి పేరును వాడుకోవాలని ఏఐసీసీ భావించింది. బిసి, యాదవ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా, ఉమ్మడి ఏపీలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన రఘువీరారెడ్డి నాయకత్వం.. సైలెంట్‌గా ఉన్న పాత కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపే అవకాశం ఉంది.ఈ 10 మంది సభ్యుల కమిటీ ప్రాథమిక విధి కేవలం టికెట్ల కేటాయింపు లేదా కార్యాలయ వ్యవహారాలకే పరిమితం కాదు. సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, తులసిరెడ్డి, షేక్ మస్తాన్ వలి వంటి దిగ్గజాలతో కూడిన ఈ బృందం త్వరలోనే జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టనుంది. గత కొన్నేళ్లుగా వైసీపీ, టీడీపీల వైపు వెళ్లిన ద్వితీయ శ్రేణి నేతలను, కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న పాత కుటుంబాలను పరామర్శించడం, తీవ్ర అసంతృప్తితో ఉన్న క్షేత్రస్థాయి శ్రేణులను తిరిగి సొంత గూటికి రప్పించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.రాజకీయ సమీకరణాల పరంగా చూస్తే, ప్రస్తుతం ఏపీలో తీవ్రమైన అధికార-ప్రతిపక్ష పోరు నెలకొంది. ఓవైపు వైఎస్ఆర్‌సీపీ తమ అభ్యర్థులను నిలబెట్టేందుకు కష్టపడుతున్న తరుణంలో, మరోవైపు కూటమి ప్రభుత్వంపై ఉండే సహజ వ్యతిరేకతను లేదా తటస్థ ఓటు బ్యాంకును ఆకర్షించడానికి కాంగ్రెస్‌కు ఇది అనుకూల సమయం. స్థానిక సంస్థల పోరులో పంచాయతీ, మండల, మున్సిపల్ స్థాయిలో బహుముఖ పోటీని సృష్టించడం ద్వారా, రాష్ట్రంలో కనీసం 10 నుండి 15 శాతం ఓటు బ్యాంకును తిరిగి సాధించవచ్చని పార్టీ అంచనా వేస్తోంది. వైఎస్సార్ వారసత్వం కార్డ్‌ను షర్మిల వాడుతుండగా, పాత కాంగ్రెస్ పునాదులను రఘువీరా బృందం బలోపేతం చేసే ప్రయత్నం చేస్తోంది.కాంగ్రెస్ బాటలో సవాళ్లు తక్కువగానేమీ లేవు. క్షేత్రస్థాయిలో పార్టీకి ఆర్థికంగా, అంగబలంతో అండగా నిలిచే నాయకత్వం దాదాపు కనుమరుగైంది. ఎన్నికల నిర్వహణ వ్యయం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, గెలుపు గుర్రాలను వెతికి పట్టుకోవడం ఈ కమిటీకి అతిపెద్ద అగ్నిపరీక్ష. అలాగే రఘువీరారెడ్డి సుదీర్ఘ విరామం తర్వాత క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యటించి, నేతలలో ఆత్మవిశ్వాసాన్ని నింపగలరనేది కూడా కీలకం. ఏది ఏమైనా, సరైన వ్యూహం లేకుండా ఎన్నికలకు వెళ్లే విధానానికి స్వస్తి పలికి, ముందుగానే పక్కా కసరత్తు ప్రారంభించడం కాంగ్రెస్ సాధించిన సానుకూల పరిణామంగానే చెప్పాలి. రఘువీరారెడ్డి నేతృత్వంలోని ఈ హైపవర్ కమిటీ ఏపీ కాంగ్రెస్‌కు ఎంతవరకు సంజీవని గా మారుతుందో వేచి చూడాలి. అధికారంలో ఉన్న కూటమిని, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్ఆర్‌సీపీని తట్టుకుని స్థానిక పోరులో స్థానాలు గెలుచుకుంటేనే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి పునాది పడుతుంది.

జనసేన తీర్థానికి వైఎస్ఆర్‌సీపీ సీనియర్ల దూరమా?

ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రాధాన్యం క్రమంగా తగ్గుతున్న క్రమంలో, ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు గుడ్‌బై చెబుతూ కొత్త దారులు వెతుక్కుంటున్నారు. విజయనగరం జిల్లా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేసిన వెంటనే నేరుగా టీడీపీ గూటికి చేరడం చర్చనీయాంశం అయింది. ప్రతిపక్షం నుంచి బయటకు వస్తున్న నేతలకు కూటమి రూపంలో రెండు వేదికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మెజారిటీ నాయకులు జనసేన వైపు చూడకుండా కేవలం తెలుగుదేశం వైపే మొగ్గు చూపడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం జనసేనలో చేరిన తర్వాత లభిస్తుందనుకున్న ప్రాధాన్యత పై రాజకీయ నేతలకు ఉన్న అనుమానాలే. వైఎస్ఆర్‌సీపీ నుంచి బయటకు వచ్చి జనసేన తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.

శిశు గృహ సంరక్షణలోని ఇద్దరు బాలికల దత్తత

దత్తత ప్రక్రియలో అన్ని నిబంధనలు, ధ్రువపత్రాల పరిశీలన

బాలికల ఆరోగ్యం, భద్రత, విద్యకు ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత సంస్థ శిశు గృహంలో సంరక్షణలో ఉన్న ఇద్దరు బాలికలకు సోమవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను చేపట్టారు. దత్తత ప్రక్రియలో భాగంగా బాలికల గుర్తింపు వివరాలు, దత్తత తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, సంబంధిత ధ్రువపత్రాలు, పత్రికా ప్రకటన, ఇతర అవసరమైన రికార్డులను పరిశీలించారు. దత్తత ప్రక్రియలో అన్ని చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలికల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, నిర్వహించిన వైద్య పరీక్షలు, ఆరోగ్య రికార్డులపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలికల ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను దత్తత తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. దత్తత తల్లిదండ్రులతో మాట్లాడిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, బాలికలను ప్రేమతో, బాధ్యతతో పెంచాలని సూచించారు. వారి ఆరోగ్యం, పోషణ, విద్య, భద్రత, సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాలికలకు సురక్షితమైన, ప్రేమపూర్వకమైన కుటుంబ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. దత్తత అనంతరం బాలికలకు కన్నబిడ్డతో సమానంగా హక్కులు, బాధ్యతలు, కుటుంబ సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం, మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్. రాజేశ్వరరావు, లీగల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, శిశు గృహ మేనేజర్ దీపిక, సోషల్ వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27 నుంచి 51వ సబ్ జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

క్రీడాకారులకు మెరుగైన వసతులు, వైద్య, భద్రతా సదుపాయాలు కల్పించాలి

ఏపీఎస్ఏ వైస్ ఛైర్మన్, ఎండీ ఎస్. భరణి



విజయవాడ, మహానగర్

నగరంలో ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు 51వ సబ్‌జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భరణి తెలిపారు. బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరగనున్న టోర్నమెంట్‌పై సోమవారం ఇందిరాగాంధీ స్టేడియంలోని స్పోర్ట్స్ భవన్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్‌టీసీ కాలనీ--మేరీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియం, పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంతో పాటు ఇతర వేదికల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రతి శాఖ తరపున నోడల్ అధికారిని నియమించి సమన్వయం కోసం సంప్రదింపు వివరాలతో జాబితా సిద్ధం చేయాలని భరణి ఆదేశించారు. వేదికల్లో పారిశుధ్యం, చెత్త సేకరణ, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఒక్కో వేదిక వద్ద మూడు బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పటమట ఇండోర్ స్టేడియంలోని లైటింగ్‌ను ఈ నెల 25 నాటికి సిద్ధం చేయడంతో పాటు ఫ్లడ్‌లైట్లు, అదనపు విద్యుత్ లోడ్, ఇతర సదుపాయాలను మెరుగుపరచాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. క్రీడాకారుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి వేదిక వద్ద రెండు అంబులెన్సులు, వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్స్‌రే, డెంటల్, ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అత్యవసర చికిత్స కోసం ప్రముఖ ఆసుపత్రులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మేరీస్ స్టెల్లా కాలేజీ వంట ప్రదేశం, పటమట ఇండోర్ స్టేడియం తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక భద్రతను పరిశీలించి, అత్యవసర నిష్క్రమణ మార్గాలను నిర్బంధం లేకుండా ఉంచాలని ఆదేశించారు. పాఠశాలల్లో జరిగే మ్యాచ్‌ల వల్ల విద్యార్థుల తరగతులకు అంతరాయం కలగకుండా ఉదయం 7 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం వేళల్లో మ్యాచ్‌లు నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని తెలిపారు. మైక్, అనౌన్స్‌మెంట్లు తక్కువ శబ్దంతో ఉండేలా చూడాలని, మ్యాచ్ షెడ్యూల్‌ను ముందుగానే పాఠశాల యాజమాన్యాలకు తెలియజేయాలని చెప్పారు. టోర్నమెంట్ వివరాలు, మ్యాచ్ ఫలితాలను మీడియాకు క్రమం తప్పకుండా అందించాలని, ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు డీఎస్‌డీఓ, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియా సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు మౌలిక వసతులు, భద్రత, వైద్యం, పారిశుధ్యం, విద్యుత్, రవాణా తదితర ఏర్పాట్లను టోర్నమెంట్ ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని భరణి తెలిపారు. సమావేశంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, డీఈఓ చంద్రకళ, డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రవణ్‌బాబు, ఎలక్ట్రికల్ ఏడీ రామకృష్ణ, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

దసరా మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

సామాన్య భక్తులకు పెద్దపీట

ఏఐ సాంకేతికతతో భద్రత, సౌకర్యాల మెరుగుదల

24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రం

సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు



విజయవాడ, మహానగర్

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దసరా మహోత్సవాలను గతంలో కంటే ఘనంగా, సామాన్య భక్తులకు మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. అక్టోబర్ 10 నుంచి 20 వరకు జరగనున్న ఉత్సవాలకు భక్తుల భద్రత, దర్శనం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, దుర్గగుడి ఈవో వీకే శీనా నాయక్ తదితరులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఏఐ ఆధారిత మొబైల్ అప్లికేషన్, డిజిటల్ స్క్రీన్లు, ఏఐ కెమెరాలు, డ్రోన్లతో పాటు క్యూలైన్లలో ప్రతి 200 మీటర్లకు దర్శనానికి పట్టే సమయాన్ని తెలియజేసే విధానంపై చర్చించారు. 22 పార్కింగ్ ప్రాంతాలు, మూడు హోల్డింగ్ ఏరియాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్మార్ట్ లడ్డూ వెండింగ్ మెషీన్లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఉచిత దర్శనాలతో పాటు ప్రసాదాల పంపిణీ, క్యూలైన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సేవలు, పారిశుధ్యం, రవాణా తదితర సదుపాయాలు భక్తులకు ఇబ్బంది లేకుండా కల్పించాలని కన్నబాబు సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణకు దుర్గాఘాట్ సమీపంలో 24 గంటలూ పనిచేసే కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. క్షేత్రస్థాయి సమాచారం, భక్తుల ఫిర్యాదులు, సూచనలపై తక్షణమే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. వీఐపీ, ప్రొటోకాల్, సాధారణ భక్తుల దర్శనాలు, వివిధ పాస్‌ల జారీ, విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులకు బ్యాటరీ వాహనాలు, అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం, ఖడ్గమాల, కుంకుమార్చన, చండీహోమం తదితర సేవలకు ఆలయ అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, సిబ్బందికి విధుల కేటాయింపుపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివరాలు వెల్లడిస్తూ సుమారు 20 లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నట్లు సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు చెప్పారు. పారిశుధ్యం, తాగునీరు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాట్లను వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర వివరించారు. అక్టోబర్ 16న మూలానక్షత్రం సందర్భంగా సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి ఆలయానికి రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో వైదిక కమిటీ సభ్యులు ఎల్.దుర్గా ప్రసాద్, కె.రవికుమార్, ఆలయ ఈఈలు ఎల్.రమాదేవి, బి.రాంబాబు, డీవీ భాస్కర్, ఏఈవోలు ఎన్.రమేష్ బాబు, డా. కె.గంగాధర్, పి.చంద్రశేఖర్, వీఎంసీ చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణీయమైన డిజైన్‌తో ఏఐప్లస్ నోవా 2 పవర్ 5జీ



విజయవాడ

ఏఐప్లస్ స్మార్ట్‌ఫోన్ సంస్థ నోవా 2 సిరీస్‌లో భాగంగా నోవా 2 పవర్ 5జీని విడుదల చేసింది. అత్యాధునిక డిజైన్, మెరుగైన పనితీరు, ఎక్కువకాలం బ్యాటరీ శక్తిని అందించేలా ఈ ఫోన్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన ఫ్యాషన్ షోలో బ్లూ గోల్డ్ ఫ్యూజన్, బ్లూ ఫ్యూజన్ రంగుల్లో నోవా 2 పవర్‌ను తొలిసారిగా ప్రదర్శించారు. ఫ్యాషన్, సాంకేతికతల సమ్మేళనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫోన్‌ను అథ్లెజర్ దుస్తులతో ప్రదర్శించారు. 6.75 అంగుళాల హెచ్‌డీప్లస్ పంచ్-హోల్ ఐపీఎస్ తెర, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, మీడియాటెక్ డైమెన్సిటీ 7100 ప్రాసెసర్‌ను ఇందులో అందిస్తున్నారు. 6జీబీ 128జీబీ, 8జీబీ 128జీబీ నిల్వ సామర్థ్య వేరియంట్లు ఉన్నాయి. 48 మెగాపిక్సెల్ కృత్రిమ మేధ ఆధారిత ప్రధాన కెమెరా, 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ కెమెరా, 13 మెగాపిక్సెల్ ముందు కెమెరా ఉన్నాయి. 33 వాట్ల వేగవంతమైన ఛార్జింగ్‌కు మద్దతిచ్చే 7,000 ఎంఏహెచ్ బ్యాటరీ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఐపీ65 రక్షణ, డ్యూయల్ 5జీ సిమ్, వై-ఫై 6, బ్లూటూత్ 5.4 సదుపాయాలు ఉన్నాయి. ఓషన్ గ్రీన్, డీప్ పర్పుల్, మిడ్‌నైట్ బ్లాక్ రంగుల్లోనూ ఫోన్ లభిస్తుంది. ప్రారంభ ధర రూ.15,999గా నిర్ణయించారు. సెప్టెంబర్ 24 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయాలు ప్రారంభమవుతాయి.

పేదల వైద్యానికి సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యత

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

115మందికి రూ.80,42,149 ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ



అవనిగడ్డ, మహానగర్

కూటమి ప్రభుత్వంలో పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు 115మందికి రూ.80,42,149 ఆర్థిక సహాయం మంజూరు కాగా ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. వీటిలో 28మందికి ఎల్ఓసీ రూపంలో రూ.44,21,957లు లబ్ధి చేకూరగా, 87 మందికి రీ-ఎంబర్సుమెంటు రూపంలో రూ.36,20,192 మంజూరు అయినట్లు తెలిపారు. నిరుపేదలు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం కోరుతూ తమ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి పంపే దరఖాస్తులను సీఎం చంద్రబాబు మానవతా ధృక్పథంతో సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేసి ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సీఎం చంద్రబాబు సహాయం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

ఘనంగా గణపతి నవరాత్రులు

మోదుమూడి, పెద మాచవరంలలో అన్న సమారాధనలు

అవనిగడ్డ, మహానగర్:



నియోజకవర్గంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం కోడూరు మండలం పెద మాచవరంలోని కోదండ రామాలయంలో గణపతి నవరాత్రి వేడుకల సందర్భంగా అన్నసమారాధన ఏర్పాటు చేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ కార్యక్రమం ప్రారంభించారు. జనసేన పార్టీ నాయకులు రెడ్డెాతు కృష్ణబాబు, కూరాకుల చంద్రశేఖర్, టీడీపీ నాయకులు కూరాకుల శివప్రసాద్, కమిటీ పెద్దలు కైతేపల్లి పానకాలరావు, శ్రీరామచంద్రమూర్తి, వీరాంజనేయులు, నల్లూరి ఆంజనేయులు, పండ్రాక శ్రీనివాసరావు, నల్లూరి ప్రసాద్, నల్లూరి రాఘవులు, కమిటీ యువకులు పాల్గొన్నారు. అనంతరం అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రి వేడుకల్లో వెంకట్రామ్ పాల్గొన్నారు. ఆలయంలో ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. చవితి ఉత్సవ వేదికపై గణనాథుని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు ఆయనను సత్కరించారు. అనంతరం యాళ్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు బచ్చు వెంకట రామారావు (రమణ), బచ్చు గోపాలకృష్ణ, జనసేన సాధక్ జొన్నకూటి ఉదయ భాస్కర్, నాయకులు యలవర్తి ఆది, ఉత్సవ కమిటీ ప్రతినిధులు బచ్చు సుబ్రహ్మణ్యం, బచ్చు మురళీకృష్ణ, బచ్చు శ్రీనివాసరావు, బచ్చు శ్రీనివాసరావు, బచ్చు రామాంజనేయులు, వల్లభదాసు మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



విజయవాడ, మహానగర్

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్‌లో ఈశ్వర విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. వేడుకల్లో భాగంగా సోమవారం గణపతి మండపం ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్తిపాటి శ్రీధర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో 47వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు నాగోతి రామారావు, 46వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పోతినీడి లోకేష్, జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షుడు వేంపలి గౌరీశంకర్, ఈశ్వర విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు ధనబోయిన శ్రీనివాస్, హేమంత్, కళ్యాణ్, బాలాజీ, మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా ఇనుముచ్చు మహేష్ బాబు

ఆగిరిపల్లి, మహానగర్



వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా శోభనాపురం గ్రామానికి చెందిన ఇనుముచ్చు మహేష్ బాబును నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సోమవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా మహేష్ బాబు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ శ్రేణులకు, అప్పారావుకు, ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బెజవాడ రాంబాబు, బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

కామేశ్వరరావు దివిసీమకు గర్వకారణం

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన కామేశ్వరరావుకు ఎమ్మెల్యే సత్కారం



అవనిగడ్డ, మహానగర్

దివిసీమకు చెందిన కామేశ్వరరావు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించటం గర్వకారణం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కోడూరు మండలం మందపాకల గ్రామానికి చెందిన కరాటే రంగ ప్రముఖులు సెన్సాయ్ పుడమి కామేశ్వరరావు సోమవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. 2026 ఏప్రిల్ 26వ తేదీ హైదరాబాదులో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ సంయుక్తముగా నిర్వహించిన లార్జెస్ట్ కరాటే ప్రదర్శన కార్యక్రమంలో కామేశ్వరరావుతో సహా 1,212 మంది పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. చెన్నై బుడోకాయ్ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ స్కూల్ ఫౌండర్, వరల్డ్ ఛాంపియన్ 'రెన్షీ' డాక్టర్ ఆర్వీవీ మణి ద్వారా ఈ ప్రదర్శనలో పాల్గొని తాజాగా కామేశ్వరరావు గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం అవనిగడ్డలో ఎమ్మెల్యేను కలిసి తాను సాధించిన విజయాన్ని వివరించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించి అభినందించారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎన్.ఎస్.జీ బ్లాక్ క్యాట్ కమెండోగా విధులు నిర్వహించటమే కాకుండా, కార్గిల్ యుద్ధ విజయ వీరునిగా మాతృదేశానికి కామేశ్వరరావు చేసిన సేవ అపూర్వమన్నారు. కరాటేలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న కామేశ్వరరావు దివిసీమ వారు కావటం దివిసీమ ప్రజలకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.

అన్న సమారాధన నిర్వహణ అభినందనీయం

- జనసేన నాయకురాలు తిరుపతి అనూష



విజయవాడ, మహానగర్

పశ్చిమ నియోజకవర్గంలోని హెచ్‌బీ కాలనీలో విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు తిరుపతి అనూష, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముదిరాజ్ శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. తిరుపతి అనూష మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో అన్న సమారాధన నిర్వహించడం అభినందనీయమన్నారు. భగవంతుడి సేవతో పాటు సమాజ సేవలో భాగంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించడం సంతృప్తినిచ్చే విషయమని పేర్కొన్నారు. అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చన్నారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేలా జరగాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలపై వినాయకుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ పండుగలను ఆనందంగా జరుపుకోవడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్న సమారాధన ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాలు అందించిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముదిరాజ్ శివాజీ, విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

రూ.4.50 కోట్ల అలంకరణలో గణపయ్య

- దర్శనానికి పోటెత్తిన భక్తులు

- నిర్వాహకులకు అభినందనలు వెల్లువ



నందిగామ, మహానగర్

పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని వాసవి మార్కెట్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం కరెన్సీ నోట్లతో అలంకరించారు. మార్కెట్ వ్యాపారులు స్వామివారిని రూ.4.50 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మండపంతో పాటు విగ్రహానికి గజమాలలు, శంఖుచక్రాలు, వివిధ రకాల ఆకృతుల్లో కరెన్సీ నోట్లను రూపొందించారు. ఈ ప్రత్యేక మండపం తయారీ కోసం వ్యాపారులు దాదాపు వారం రోజుల పాటు శ్రమించారు. కరెన్సీ గణేష్‌ను దర్శించుకునేందుకు నందిగామతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా కరెన్సీ గణేష్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. ఎంతో వ్యయప్రయాసలతో గణపతి మంటపాన్ని కరెన్సీ నోట్లతో అలంకరించిన నిర్వాహకులకు భక్తులు ప్రశంసలతో ముంచెత్తారు.

పోలీస్ ఉద్యోగాల కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్

అమరావతి, మహానగర్



రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ద్వారా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో అర్హత కలిగిన అభ్యర్థులకు పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా సీఈడీఎం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆఫ్‌లైన్ ఉచిత శిక్షణకు బీపీఎల్ కార్డు తప్పనిసరి అర్హతగా పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో తెల్ల రేషన్ కార్డు లేదా సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని మంత్రి తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగం పొందాలని ఆకాంక్షించే మైనారిటీ అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణతో పాటు విద్యాపరమైన మద్దతు అందించడమే సీఈడీఎం ఉచిత శిక్షణ కార్యక్రమం లక్ష్యమన్నారు. రాత పరీక్షకు సంబంధించిన జనరల్ స్టడీస్, రీజనింగ్, కరెంట్ అఫైర్స్‌తో పాటు నియామక పరీక్షలోని ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన రాష్ట్రవ్యాప్త మైనారిటీ అభ్యర్థులు తమ పూర్తి వివరాలను ఽఽఽ.ఖజూఽవనఎఎఽన.శీతీస్త్ర వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 08645-297535, 7386789966 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. సీఈడీఎం మైనారిటీ అభ్యర్థులకు పోలీస్ నియామకాలు సహా ఉద్యోగ, ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. మైనారిటీ నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాల పోటీ పరీక్షల్లో రాణించాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.



కృతి శెట్టికి పుట్టినరోజు కానుక.. ‘జనవరి 12 విడుదల’లో దీపుగా బేబమ్మ

కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా ‘జనవరి 12 విడుదల’ చిత్రబృందం ఆమెకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సంక్రాంతి వినోదాత్మక చిత్రంలో కృతి శెట్టిని ‘దీపు’గా పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ హాఫ్ శారీలో కనిపించారు. ఊదా, గులాబీ రంగులతో కూడిన దుస్తుల్లో ఆమె ఎంతో అందంగా దర్శనమిచ్చారు. చారిత్రక కట్టడం బ్యాక్ గ్రౌండ్‌లో కనిపిస్తుండగా.. చిరునవ్వుతో కృతి శెట్టి ఇచ్చిన పోజ్ పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ ద్వారా ఆమె పోషిస్తున్న పాత్ర చాలా సంప్రదాయబద్ధంగా ఉంటుందని క్లారిటీ వచ్చింది. ‘జనవరి 12 విడుదల’ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ‘బావ బామ్మర్ది సౌజన్యంతో’ అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇటీవల వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లతో రూపొందించిన హాస్యభరితమైన వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు.ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.



‘ఆదర్శ కుటుంబం’ నుంచి ‘నారాయణమ్మ’ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్!

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘ఆదర్శ కుటుంబం’ సినిమా నుంచి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి పాటైన ‘నారాయణమ్మ’ సాంగ్‌ను సెప్టెంబర్ 22న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ పాటపై ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి, నివేతా థామస్, డింపుల్ హయతి తదితరులు నటిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలవుతోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



‘ది పారడైజ్’కు సెన్సార్ షాక్.. 21 కట్స్‌తో ‘ఏ’ సర్టిఫికెట్.. ఫైనల్ రన్‌టైమ్ ఇదే

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ఆసక్తికరమైన చిత్రం ‘ది పారడైజ్’. ‘దసరా’ తర్వాత ఈ ఇద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న వేళ సెన్సార్ ప్రక్రియకు సంబంధించిన తాజా సమాచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ‘ఏ’ సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాకుండా సినిమాలోని పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మొత్తం 21 మార్పులు, కట్స్ సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని హింసాత్మక సన్నివేశాలు, తీవ్ర అభ్యంతరకరమైన పదజాలం, హీరో పాత్ర చేతిపై కనిపించే వివాదాస్పద టాటూపై సెన్సార్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. సెన్సార్ సూచనల మేరకు చిత్రబృందం కొన్ని హింసాత్మక సన్నివేశాలను కుదించడంతో పాటు, కొన్ని సంభాషణలను మ్యూట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే అవసరమైన హెచ్చరికలను కూడా సినిమాలో చేర్చినట్లు సమాచారం. ఈ మార్పుల అనంతరం ‘ది పారడైజ్’ తుది నిడివి 174 నిమిషాలుగా, అంటే 2 గంటల 54 నిమిషాలుగా ఖరారైంది. తొలుత ఈ సినిమా నిడివి 2 గంటల 49 నిమిషాలుగా ఉండేలా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రణాళిక రూపొందించారు. అయితే సెన్సార్ సూచించిన మార్పుల కారణంగా తుది నిడివిలో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.ఇక సెన్సార్ బోర్డు 21 కట్స్ సూచించినట్లు వస్తున్న వార్తలపై నాని అభిమానుల్లో చర్చ మొదలైంది. ‘దసరా’ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న చిత్రం కావడంతో ‘ది పారడైజ్’పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రా యాక్షన్, బలమైన కథాంశం, నాని పాత్ర ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని చిత్రబృందం ఇప్పటికే చెప్పుకొచ్చింది. అణచివేతకు గురైన ఓ సమాజం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేసే నేపథ్యంలో ఈ పీరియాడిక్ మాస్ డ్రామాను రూపొందించినట్లు సమాచారం. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. మరోవైపు ఎలాంటి అధికారిక ట్రైలర్ విడుదల చేయకుండానే టీజర్, పాటలతో సినిమాపై భారీ ఆసక్తిని పెంచడం ‘ది పారడైజ్’కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

అనుమాన పక్షి రిలీజ్ ట్రైలర్.. కొత్త డేట్ ఇదే..

రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ హీరో, హీరోయిన్లుగా వస్తోన్న కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ చిత్రానికి విమల్‌కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని చిలక ప్రొడక్షన్స్ పతాకంపై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 25న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓ ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. మొదటి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ట్రైలర్‌లో కొత్త తేదీని రివీల్ చేశారు. కాగా.. ఈ మూవీలో ప్రిన్స్, రాశి, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, అజయ్ కీలక పాత్రల్లో నటించారు.



PRINTED AND PUBLISHED BY MUPPIRISETTY JAGADEESH, On behalf of CATERWEALTH MEDIA LLP, PRINTED at M/S. SREE SESHASAI ENTERPRISES, D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT CATERWEALTH MEDIA LLP, 3RD FLOOR, 59-12-9A, FIRST LINE, GAYATHRI NAGAR, VIJAYAWADA, NTR DISTRICT, ANDHRA PRADESH. EDITOR: MUPPIRISETTY JAGADEESH. RNI REGD NO. APTEL/2016/70247, Email I D : mahanagarap@gmail.com Phone : 9044417999